# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 21 ఏప్రిల్ 2025


## వైభవోపేతం .... రామలింగేశ్వర స్వామి రథోత్సవం...



**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
స్థానిక రామేశ్వరంలోని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 10వ రోజు ఆదివారం కమనీయంగా గంగా రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామి వారి ఆలయం నుండి రామేశ్వరం పుర వీధుల గుండా మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాటం, వేషధారులతో గ్రామోత్సవం సాగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, స్థానికులు రథోత్సవం లో పాల్గొని కాయ, కర్పూరం సమర్పించి పూజించారు. ఆలయంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. రథోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి, మాజీ టీటీడీ మెంబెర్ మారుతి ప్రసాద్ రావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బంగారు మునిరెడ్డి, 28వ వార్డు కౌన్సిలర్ వంశీ,ట పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కాగా రాత్రి 7 గంటలకు దేవస్థానం నందు కూచిపూడి నృత్యం ,కోలాటం భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీధర్, ఆలయ కమిటీ ఛైర్మన్ రాజారెడ్డి, పాలక మండలి సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున స్థానికులు, స్వామి వారి భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం



**బద్వేల్ అర్బన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
రాష్ట్ర మరియు అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య అన్నారు. ముఖ్యమంత్రి జన్మద్నిన పురస్కరించుకొని వెంకటసుబ్బయ్య సమక్షంలో బద్వేలు వాసవి కాంప్లెక్స్ లో ఆదివారం సాయంత్రం కేక్ కటింగ్ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. పట్టణ, పరిసరప్రాంతాలకు చెందిన పలువురు ఆర్యవైశ్యప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేక్ కటింగ్ అనంతం పరిటాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని, ఆయన రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే యువత ఉద్యోగాల కోసం కంపెనీలను రప్పిస్తున్న ఘనత చంద్రబాబుదే అని, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకునే అవకాశం తనకు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. వాసవీ మాత అనుగ్రహముతో ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆర్యవైశ్యులందరమూ ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి నాగరాజ, రాఘవేంద్ర, వినోద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులలో భారీ అక్రమాలు

స్టోర్ బియ్యంను సన్నాళ్లుగ మార్పు... పేదల నోరు కొట్టి జేబులు నింపుకుంటున్న రైస్ మిల్ యజమానులు... జిల్లా అధికారులు పట్టించుకోవాలి





**రాయచోటి ఏప్రిల్ 20 ప్రభాతవార్త**
అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో ఉన్న రైస్ మిల్లుల్లో భారీ అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు రానే వస్తున్నాయి రైస్ మిల్లు లకు గ్రామీణ ప్రాంతాల నుంచి వరి ధాన్యం పెద్దగా రాకపోవడమే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా వరి పంటను రైతులు పెద్దగా సాగు చేయకపోవడం వలన రైస్ మిల్లులకు వరి ధాన్యం పెద్దగా రాక మిల్లులు కూడా పనిచేయడం లేదు పనిచేస్తున్న కొన్ని మిల్లులలో కూడా భారీ అక్రమాలకు చోటు చేసుకుంటూ పట్టణ గ్రామీణ ప్రాంతాలలో కొనుగోలు చేసుకొచ్చిన స్టోర్ బియ్యాన్ని సన్నాలుగా మిషన్లో తయారు చేస్తూ వాటికి సంచులు మారుస్తూ పలు కంపెనీల పేర్లు పెట్టి సన్నాలుగా పేరు చెప్పుకుంటూ పాత బియ్యం,కొట్టబియ్యం అంటూ మిల్లుల వాళ్ళు లక్షల రూపాయలు జేబులు నింపుకుంటున్నారని పలువురు నుండి ఆరోపణలు రానే వస్తున్నాయి. ఏది ఏమైనా రైస్ మిల్లులలో జిల్లా అధికారులు తనిఖీలు చేపట్టి రైస్ మిల్లులలో సన్నాళ్లుగా తయారు చేస్తున్న వాటిపై దృష్టి సారించి అలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలంటూ పలువురు కోరుతున్నారు.

## కలసి కట్టుగా సాగుదాం ..

## ఆప్నా బలోపేతానికి కృషి చేద్దాం.

రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఏవి సుబ్బారెడ్డి



**మదనపల్లె, ఏప్రిల్ 20: (ప్రభాతవార్త):**
రాష్ట్రంలోని ప్రైవేటు ప్రాక్టీసనర్స్, నర్సింగ్ హోమ్ (అప్నా) అసోషియేషన్ కలసి కట్టుగా సాగుతూ సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని అప్నా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏవి .సుబ్బా రెడ్డి కోరారు. ఆదివారం హార్సిలిహిల్స్ లో ఏపీ, కర్నాటక రాష్ట్ర వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి కీలకమైనదన్నారు. కార్పోరేట్ వైద్యశాలల కన్నా చిన్న మధ్యతరహా హస్పిటల్స్ ఎన్నో సమస్యల మధ్య నడుస్తున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పది బెడ్లు ఉన్న ఆసుపత్రులకు కూడా వర్తింపజేయాలన్నారు. అంతేగాకుండా ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అవసరమన్నారు. ఆసుపత్రుల అనుమతులకు సింగిల్ విండో విధానాన్ని తీసుకు రావాలన్నారు. దీని వల్ల వ్యయ ప్రయాసలు చాలా మట్టుకు తగ్గుతాయన్నారు. అసోషియేషన్ సమావేశాలకు రావడం వివిధ కార్యక్రమాల ద్వారా ఇటు ప్రజలకు ఆదికార యంత్రాంగానికి మరింత చేరువ కావాలన్నారు. సభ్యుల సంఖ్య పెరగాలన్నారు. అప్పుడే మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోంల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు . వైద్య వృత్తికి సంబంధించి వివిధ కమిటీలో డాక్టర్లకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. ప్రతి జిల్లాలో పర్యటించి అప్నా కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నార నాలుగైదు నెలలలోగా కమిటీలను పూర్తి చేసామన్నారు. ఇండియన్ మెడికల్ అసోషియేషన్ సహాయ సహకారంతో ఆప్నాను ముందుకు తీసుకుపోవడం జరుగుతుందన్నారు. అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. రోగులకు మెరుగైన ఆపై నాణ్యమైన సేవలు అందజేయాలన్నారు. వైద్య వైద్య సేవలలో డాక్టర్లకు సమస్యలు ఎదురైతే కలసి కట్టుగా మాట్లాడి పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. అప్నా పటిష్టత కోసం సమయం కేటాయించి బలోపేతం కావాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతామన్నారు

# ముస్లింలను నమ్మించి మోసం చేసిన వైకాపా

- వక్ఫ్ బోర్డు విషయంలో టీడీపీ ఒకే మాట
- ముస్లింలకు నష్టం కలిగితే రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెడతాం
- పొత్తులో ధర్మంగా నూరు శాతం మద్దతు ఇచ్చాం
- ద్వంద వైఖరి వ్యవహరిస్తున్న వైసీపీ
- ముప్పై ఏళ్లుగా కానీ సమస్యలను పరిష్కరించాం
- నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



**పులివెందుల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
ముస్లిం సోదరులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు విషయంలో తెదేపాది ఒకే వైఖరి అని పుత్తులో ధర్మంగా నూరు శాతం మద్దతు ఇవ్వడం జరిగిందని, వైసీపీ లాగా లోక్ సభ లో వ్యతిరేకించడం రాజ్యసభలో అనుకూలంగా మద్దతు ఇవ్వడం ఇలా ద్వంద్వ వైఖరి మాపార్టీది కాదని నియోజక వర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో వైసీపీ ముస్లిం సోదరులను మభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తోంది అన్నారు. లోకసభలో వ్యతిరేకంగా రాజ్యసభలో అనుకూలంగా ఓటు వేసింది వైసిపినే ముస్లింలును నమ్మించి మోసం చేసిందన్నారు. మేము కూటమిలో ఉన్నాం కాబట్టే పొత్తుల ధర్మంగా వక్ఫ్ బోర్డు ఆస్తులకు అనుకూలంగా ఓటు వేయడం జరిగిందనీ వైసీపీ లాగా మేము ద్వంద వైఖరి అవలంబించలేదు అని మేము ఒకే మాట మీద నిలబడ్డామ న్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నామని కానీ నిజంగా ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలిగితే రాష్ట్ర ప్రయోజనాలను కూడా పక్కనపెట్టి రాష్ట్ర ముస్లిం సోదరుల తరఫున మా ముఖ్యమంత్రి మేము పోరాడుతామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు విషయంలో మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మా పార్టీ లోని ముస్లిం సోదరుల అబిప్రాయాలు తీసుకొని పార్లమెంటులో కొన్ని సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వంను కోరామని అందుకు కేంద్ర ప్రభుత్వం కూడా మేము చెప్పిన సవరణలకు ఆమోదం తెలిపింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో ముస్లిం సోదరులు అధైర్య పడొద్దు అని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండానే సవరణలు చేయడం జరిగింది అన్నారు. ఇంకా ఇబ్బంది కలిగే అంశాలు ఉంటే వాటిని కూడా సవరణ చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. పులివెందులలో 40 ఏళ్ల నుంచి పులివెందులలో మీకు అండగా ఉన్న కూడా ముస్లిం లకు వైయస్ కుటుంబం చేసింది శూన్యం అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యలను కూడా మా కూటమి ప్రభుత్వం పరిష్కారం చేసి పులివెందుల ముస్లిం సోదరులకు అండగా నిలిచిందనీ , మేమే ఇక్కడున్న ముస్లిం సోదరులను ఆర్డిఓ వద్దకు తీసుకెళ్లి ఈద్గా భూములను సర్వే చేసి ముస్లిం సోదరులకు 9 ఎకరాలు, అలాగే బ్రాహ్మణపల్లి వద్ద 75 సెంట్లు మార్కింగ్ వేసి అప్పజెప్పడం జరిగిందని ఇది మాకు ముస్లిం సోదరుల మీద ఉన్న చిత్తశుద్ధి అన్నారు. కరోనాలో పులివెందుల వైసీపీ మైనార్టీ నాయకుడు రసూల్ తమ్ముడు ఇస్మాయిల్ చనిపోతే కూడా చూడటానికి కూడా వైయస్ కుటుంబ సభ్యులు వెళ్లలేదని వాళ్ళు మీకోసం అంత చేస్తే కనీసం చనిపోతే చూడటానికి కూడా పోలేదనీ,మాకు వాళ్లు ఓట్లు వేయకున్న కూడా కరోనలో ధైర్యంగా రసూల్ తమ్ముడు ఇస్మాయిల్ చనిపోతే చూడటానికి వెళ్ళడం జరిగిందనీ అది మాకు ఉన్న నిబద్ధత అన్నారు. వైసీపీ డ్రామాలు ఆపితే బాగుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొరియర్ ప్రసాద్ ,రాష్ట్ర హజ్ హోస్ డైరెక్టర్ మహబూబ్ బాష,ఖాసీం, పులివెందుల టీడీపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

: అన్నా కేంటిన్ ఆవరణలో పేదలకు అన్నదానం

: పార్టీ ఆఫీసులో కేక్ కటింగ్ సంబరాలు



**బద్వేలు ,ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):**
తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు , ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో బద్వేలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అన్న కేంటిన్ ఆవరణలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నేతలు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. పేదల పెన్నిధిగా రాష్ట్ర ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్న చంద్రబాబునాయుడు ఎంతో కార్యదక్షతతో చేసే ప్రతి కార్యక్రమం ప్రజలు మరచిపోలేరని వారు అన్నారు. దేశంలోనే మంచి గుర్తింపు పొందిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని 75 సంవత్సరాలు ఉన్నప్పటికీ ఇప్పటికీ నిరంతరాయంగా ప్రజలకోసం పాటుపడుతూ ఏ కార్యక్రమాలు చేపట్టాలన్నా మంచి ఆలోచనతో పదిమందికి ఉపయోగపడే విధంగా చేస్తూ తెలుగుదేశం పార్టీని ముందుకు నడిపిస్తూ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని ముందుకు సాగిస్తున్నారన్నారు. ఎన్నికష్టాలు వచ్చినా, ఎంతమంది ఇబ్బంది పెట్టినా ఒక శక్తిగా ఎదిగి ఆయనకు ఉన్న అనుభవంతో ఈరోజు రాష్ట్ర ప్రజలకు, రాష్ట్రానికి దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రోశన్న, టీడీపీ పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, ఎల్ఎస్‌పీ డ్యామ్ చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, లాయర్ ప్రసాద్, డిష్ ప్రతాప్, నరసింహనాయుడు, కనమర్ల పూటి ప్రసాద్, మణ్యం రామిరెడ్డి, ఏవో సుధాకర్‌రెడ్డి, ఈగ సుబ్బారెడ్డి, జోగ్గారిపల్లె కాంట్రాక్టర్ శ్రీనివాసుల రెడ్డి, టీవీఎస్ రవికుమార్‌రెడ్డి, అట్లూరు, గోపవరం బి.కోడూరు తదితర మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# జగజ్జననీ, అంజనీపుత్రా చంద్రన్న ను దీవించండి



అమ్మవారి శాలలో పూజలు నిర్వహిస్తున్న జగన్మోహన్ రాజు, పార్టీ నాయకులు



పాత బస్టాండ్ లో పేదలకు అన్నదానం చేస్తున్న జగన్ రాజు పార్టీ నాయకులు

**రాజంపేట అర్బన్, ఏప్రిల్20 ప్రభాతవార్త**
తమ నాయకుడు నారా చంద్రబాబునాయుడు నుఆశీర్వదించాలని, రాష్ట్ర ప్రజలకు సేవ చేసేందుకు దీవించాలని ఆకాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు ఆధ్వర్యంలో ఆదివారం పలు ఆలయాలలో పూజలు నిర్వహించారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75 వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ రహదారిలోని ఎన్టీఆర్ విగ్రహానికి జగన్మోహన్ రాజు ,పార్టీ నాయకులుగజమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. చంద్రబాబు పేరున అమ్మవారి శాలలో పూజలు చేశారు.ఆంజనేయ స్వామి ఆలయంలో ఆకు పూజ చేశారు. గాలివారిపల్లె చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం పాత బస్టాండ్ లో భారీ ఎత్తున పేదలకు అన్నదానం చేసారు. పార్టీ కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి పరస్పరం తెలుగు తమ్ముళ్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగన్ రాజు మాట్లాడుతూ పేదల పెన్నిధి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.పేద వాళ్ళ కడుపు నింపుతున్న ముఖ్యమంత్రికి దీర్ఘాయుష్మాన్ భవ ఇవ్వాలని ఆకాంక్షిస్తూ అన్నా క్యాంటీన్ ఆదర్శంతో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ సుధాకర్,మల్లెల సుబ్బరాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, చమర్తి సురేష్ రాజు, గుగ్గిళ్ళ చంద్రమోళి, బాపనయ్య, అబూబకర్, ఇది మడకల కుమార్, ఎస్వీ రమణ, దొంతం శివకుమార్, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయ,పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ధేయంగా పనిచేస్తున్న నాయకుడు చంద్రబాబు

**కమలాపురం ఏప్రిల్ 20 ప్రభాత వార్త**
అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అనే ఎమ్మెల్యే పుత్ర కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు. ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయ ఆవరణంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ముందుగా టిడిపి నాయకులు కార్యకర్తల ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం నగర పంచాయతీ పరిధిలోని క్షేత్రాలయం నందు అన్నదాన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇంది రెడ్డి వేణుగోపాల్ రెడ్డి టిడిపి జిల్లా మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్బాషా వాసుదేవరెడ్డి రాఘవరెడ్డి దివాకర్ రెడ్డి కంకర సుబ్బారెడ్డి మల్లేష్ రాయల్ ధర్మారెడ్డి మస్తానయ్య శంకర్‌యాదవ్ శంకర్‌రెడ్డి గండి నారాయణ రాజా రెడ్డి దాది రామయ్య చిన్న సుబ్బారెడ్డి మల్లికార్జున శెట్టి సీమోన్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది పై మండిపడ్డ ఎమ్మెల్యే

కమలాపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా బెడ్లు పండ్లు రోగులకు పంపిణీ చేసేందుకు వెళ్లిన సమయంలో ఆస్పత్రి సిబ్బంది ఉండాల్సిన సిబ్బంది కంటే తక్కువ ఉండడంతో ఆయన మండిపడ్డారు. వైద్యం చేయవలసిన వైద్య సిబ్బంది వారిని గాలికి వదిలి రిజిస్టర్ల సంతకాలకే పరిమితం అవ్వడాన్ని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మొదటిసారి ఇలా మళ్లీ పునరావతమైతే వారిపై శాఖా పరమైన చర్యలకు అధికారులకు తెలియజేసి వారిపై చర్యలు తీసుకునేలా చేస్తానన్నారు. వైద్యానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా వారిపై కొందరు దురుసుగా కూడా ప్రవర్తిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటిది ఉపేక్షించే ఉండదని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ ఏర్పాటుచేసిన 30 పడకల ఆసుపత్రిని మరింత అభివృద్ధి చెంది 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెందాలని ధ్యేయంతో పనిచేస్తుంటే ఇక్కడ సిబ్బంది అందుకు విరుద్ధంగా ఉన్నారన్నారు ఆస్పత్రి అభివృద్ధి కోసం ప్రజల వైద్యం అందించేందుకు కావలసిన పరికరాలు వైద్య సిబ్బంది కొరత ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు

## మహిళల రక్షణ, డ్రగ్స్ నివారణ పై అవగాహన.

తంబళ్లపల్లె ఏప్రిల్ 20 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె ఎస్సై లోకేష్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో మహిళల రక్షణ తోబాటు డ్రగ్స్ నివారణ యాప్ ల పై కానిస్టేబుల్స్ లక్ష్మీనారాయణ, రాఘవేంద్రలు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిపై పోలీసులు తీసుకున్న చర్యలు అదేవిధంగా మండలంలో యువతను పెడదారి పట్టిస్తున్న డ్రగ్స్ నివారణ పై పోలీసులు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలు యాప్ ద్వారా సూచించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం

నిమ్మనపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నిమ్మనపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని మండల నాయకులు ఘనంగా జరుపుకున్నారు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ భాష పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బి. రాజన్న మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ తల్లి జాతర మహోత్సవం..

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:



కడప నగరంలో 49వ డివిజన్ అలంఖాన్ పల్లెలో కొలువుదీరిన శ్రీ మారెమ్మ దేవత ఆలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తెల్లవారి నుంచి పెద్ద ఎత్తున భక్తులు నిండు కుండ బోనాలు సమర్పించుకున్నారు. ఆలయం ఎదుట మరి కొంతమంది జంతు బలి గావించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు ఆలయానికి ప్రదక్షిణ చేసి అమ్మవారిని శరణు కోరారు. ఆలయ కమిటీ చైర్మన్ జయరామిరెడ్డి పిలుపుమేరకు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు మన్మోహన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం బసవరాజులచే బండు లాగుడు పోటీలు జరిగాయి. అమ్మవారి జాతరను భక్తులు తిలకించి తరించిపోయారు.

## వాయల్ ఒడ్డులో చంద్రబాబు జన్మదిన వేడుకలు..

సుండుపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లె గ్రామం వాయలు ఒడ్డు బిడికి క్రాస్ సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగం ఉపాధ్యక్షుడు ఎం ఆనంద నాయక్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 వ జన్మదిన వేడుకలు రంగ రంగ వైభవంగా కేక్ కట్ చేసి జరుపుకొన్నారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల పరిపాలన అందించాలని కలియుగ దైవము అయినటువంటి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పరిపాలన మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లాలని ఆశిస్తూ వేడుకలు జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు రెడ్డి నాయక్ మరియు జయరాం నాయక్, సీనియర్ టీడీపీ నాయకులు సి.వి.రమణ ,ఎల్లయ్య, మోహన, సుబ్బరాయుడు ,వెంకటేశు మరియు తెలుగుదేశం పార్టీ యూత్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక ఉచిత ఉపనయన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

కడప కార్పొరేషన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:



జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతిని పురస్కరించుకుని కడప నగర బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో వచ్చే నెల మే 2 తేదీ శుక్రవారం ఉదయం 6 నుంచి నగరంలోని ఆకుల వీధిలో శ్రీ రాజరాజేశ్వరి ఆలయం నందు బ్రాహ్మణుల వటువులకు తలపెట్టిన సామూహిక ఉచిత ఉపనయన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నగర బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు పిడతల గోపాల కృష్ణ శర్మ , బ్రాహ్మణపల్లి చంద్రమోళీశ్వర శర్మ, వారణాసి శ్రీధర్ శర్మ కోరారు. ఆ మేరకు ఆదివారం స్థానిక శ్రీ రాజ రాజేశ్వరి దేవస్థానంలో ఉచిత సామూహిక ఉపనయన కార్యక్రమాన్ని చెందిన కరపత్రం ఆవిష్కరించారు. ఉచిత ఉపనయన కార్యక్రమాన్ని బ్రాహ్మణ కుటుంబాలు సద్వినియం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. సమావేశంలో నగర బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు సాయిమిత్ర, చరణ్, సాంబమూర్తి, కిషోర్, జగదీష్, ప్రసాద్ రావు, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

దువ్వూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



మండల కేంద్రం అయిన దువ్వూరు మూడు రోడ్ల కూడలి నందు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు దువ్వూరు మండల అధ్యక్షులు బోరెడ్డి రమణా రెడ్డి, పట్టణ ఇంచార్జి పాపినేని రాంబాబు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## యన్ జి వో ఉద్యోగులకు త్వరలో
# ఇంటి స్థలాలు ఇవ్వడానికి కృషి చేస్తాం

కడప కార్పొరేషన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:



కడప జిల్లా ఎన్జీవోస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కడపలో సర్వసభ సమావేశం అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిలు గా ఏపీ ఏ న్జి జి వో అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవి కుమార్ పాల్గొన్నారు. సొసైటీ అధ్యక్షుల కొండారెడ్డి మాట్లాడుతూ జమా ఖర్చులు లెక్కలు చెప్పి సొసైటీ కి అందరూ సహకరించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు మాట్లాడుతూ డైరెక్టర్స్ అందరూ సహకరించాలని అభివృద్ధి కి తోడుపడాలని, స్థలం రాని మిగిలిన సభ్యులుకు రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విద్యా సాగర్ గార్ల సహకారంతో ఖచ్చితంగా స్థలం సాధింస్తమన్నారు, సొసైటీ పాలక వర్గ డైరెక్టర్స్ ఉమ్మడి కడప జిల్లా లోని తాలూకా అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్ మునెయ్య, పెన్షసినోర్ల అధ్యక్షులు రామమూర్తి నాయుడు, రిటైర్డ్ ఉద్యోగులు, సభ్యులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో చలివేంద్రం..

సుండుపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



తిమ్మ సముద్రం రైతు సహకార సంఘం నందు కడప డిసిసి బ్యాంకు డిప్యూటీ రిజిస్టర్, ఆఫీసర్ స్పెషల్ డ్యూటీ వారు చలివేంద్రం ఏర్పాటు చేశారని చీప్ మేనేజర్ పి చంద్రశేఖర్ తెలియజేశారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం2025 ను పురస్కరించుకొని సంఘంను సందర్శించి సభ్యులకు మరియు ఖాతా దారులకు చల్లని నీరు అందించుటకు సంఘం పర్సనల్ ఇంచార్జ్ ఎస్ ఎం డి హాబిబుల్లా మరియు సంఘ చీపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె రెడ్డిబాబు మరియు సంఘ సిబ్బంది ఆధ్వర్యంలో యేర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో మేనేజర్ పి ఆంజనేయులు, క్యాప్ అసిస్టెంట్ డి ప్రేమ్ కుమార్, బ్రాంచి సూపర్వైజర్ ఎస్ మస్తాన్ మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## సుండుపల్లెలో ఈస్టర్ పర్వదిన వేడుకలు..

సుండుపల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుల్లవాండ్లపల్లి దగ్గర సెయింట్ జాన్ లూథరన్ చర్చి నందు పాస్టర్ జయరాజ్ ఏసుక్రీస్తు యొక్క పునరుత్తాన వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు పాపులను రక్షించడానికి ఈ లోకానికి వచ్చాడని గుడ్ ఫ్రైడే రోజు తన్ను తాను బలిగా అర్పించుకున్నాడని, మూడు రోజుల తర్వాత అనగా ఆదివారం తిరిగి లేస్తాడు అనే నమ్మకంతో క్రైస్తవులంతా ఆదివారం రోజు యేసు క్రీస్తు యొక్క పునరుత్థాన దినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్ ఎన్నికల నోటిఫికేషన్ పోస్ట్ పోన్

రాయచోటి ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులవారి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా ఎన్నికల నిర్వహణ కొరకు ఎన్నికల అధికారిగా వర్షం ఆ కుమార్ ను నియమించినందున, శనివారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడమైనది.అయితే, కొన్ని అనివార్య కారణాల వల్ల 04.05.2025 చిత్తూరు జిల్లాలో APRSA ఎన్నికలు నిర్వహించుటకు శనివారం ఇచ్చిన చిత్తూరు జిల్లా ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ ను పోస్ట్ పోన్ చేస్తూ, తొందరలో తదుపరి తేదీ ప్రకటిస్తామని చిత్తూరు జిల్లా రెవెన్యూ ఉద్యోగులకు ఎన్నికల అధికారి మరియు ఏపీ ఆర్ ఎస్ ఏ (ప్రెసిడెంట్) నరసింహ కుమార్ తెలియచేయడమైనది.

# గొర్లండేడు క్రాస్ వద్ద ఓమిని, ఆటో ఢీ

**ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం...మరొకరికి తీవ్ర గాయాలు.**

రాయచోటి ఏప్రిల్ 20 ప్రభాతవార్త



ఓమ్ని వాహనం ఆటో ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరు మృతి ముగ్గురు తీవ్ర గాయాలు. అయ్యాయి మృతుడు గాలివీడు మండలం తూముకుంటకు చెందిన వ్యక్తి గుర్తింపు క్షతగాత్రులు రాయచోటి కి చెందినవారుగా లెక్కించారు. సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ సిఐ విశ్వనాథ్ రెడ్డి వారి సిబ్బంది కలిసి పరిశీలించి కేసు నమోదు చేశారు.

## వైభవంగా ముగిసిన గురువుదేవర మహోత్సవం

**- భక్తులతో కిటకిటలాడిన ఇరుగులమ్మ తల్లి ఆలయం**

గాలివీడు, ఏప్రిల్ 20(ప్రభాతవార్త):



మండలంలోని గోపనపల్లె గ్రామం పూజారి వాండ్లపల్లెలో గురువుదేవర మహోత్సవం అత్యంత వైభవంగా ముగిసింది. పెడకంటి కాపులలో అతిపెద్ద గురువు దేవర నల్లాబత్తుని గురువుదేవర మహోత్సవం ఇరుగులమ్మ తల్లి ఆశీస్సులతో 40 సంవత్సరాల తరువాత నిర్వహించుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్య క్తం చేశారు. గురువుదేవర మహోత్సవానికి వ చ్చిన భక్తులతో ఇరుగులమ్మ తల్లి ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. అమ్మవారి కటాక్షంతో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండేలా దీవించాలని ఆకాంక్షించారు. గురువుదేవర కార్యక్రమానికి విచ్చేసిన వేలాది మం ది ప్రజలకు వివిధ రకాల వంటకాలతో విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ మహోత్సవానికి నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి

రాయచోటి, ఏప్రిల్ 20:(ప్రభాతవార్త):



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతుందని నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి అత్యంత ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకమని,విజనరీ నేత నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతుందన్నారు. 4వ సారి ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా పని చేసి రాష్ట్రలో ప్రతి ఒక్కరి మన్ననలు పొందారన్నారు. గతంలో శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనంపరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవించే విధంగా ఆయన పరిపాలన ఉండాలని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు.

తండ్రులు తమ పిల్లల జీవితాలకు చేసేత్యాగాలను, సహకారాన్ని గుర్తించడానికి ప్రపంచవ్యాప్తంగా ఫాదర్స్ డే జరుపుకుంటారు. ఈ రోజు పితృత్వాన్ని మరియు దాని మహత్తును స్మరించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ తేదీలలో దీనిని జరుపుకుంటారు. అయినప్పటికీ, అనేక దేశాలు జూన్ మూడవ ఆదివారం ఈ రోజును పాటిస్తాయి. ఫార్స్ డే అనేది తమ పిల్లలు మరియు కుటుంబాల జీవితాల్లో తండ్రులు పోషించే అనివార్యమైన పాత్రను గుర్తుచేస్తుంది కాబట్టి ఇది చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. పిల్లల్ని కనిపెంచి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో తల్లిదండ్రులిద్దరికీ సమాన పానరత ఉన్నపనపటికీ తల్లికి లభించిన గుర్తింపు తండ్రికి లభించడం లేదని భావించి.. తండ్రి పాత్రకు తగిన గుర్తింపుకోసం ఒక కూతరు పడిన తపన నుంచి పుట్టిందే ఈ ఫాదర్స్‌డే.

# ప్రియమైన నాన్నకు ప్రేమతో..




**ఈ సంవత్సరం** జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా మరియు యుఎస్‌లో ఫాదర్స్ డే జరుపుకుంటారు. పిల్లల భవిష్యత్తుల మరియు శ్రేయస్సు పట్ల తండ్రి యొక్క నిరంతర ప్రేమ మరియు మద్దతు పట్ల మీకు ఉన్న అపారమైన కృతజ్ఞతలను పిల్లలు ప్రదర్శించే రోజు ఇది ఫాదర్స్‌డే అనేది భారతదేశపు సాంప్రదాయం కాదు. కానీ పాశ్చాత్య ప్రపంచం యొక్క ప్రభావంతో దీనిని భారతీయులు కూడా పాటిస్తున్నారు. ఇది జూన్ మూడవ ఆదివారం నాడు పాటిస్తారు. ఈ ఈవెంట్ పబ్లిక్ హాలిడే కాదు. ఈ రోజును సాధారణంగా ముంబై, న్యూఢిల్లీ, చెన్నై బెంగళూరు, పూణే, కోల్‌కతా, జైపూర్, లక్నో మరియు ఇతర పెద్ద నగరాల్లో మాత్రమే జరుపుకుంటారు. ఈశాన్య రాష్ట్రమైన నాగాలాండ్ మరియు కేరళలో ఇది భారీ సెలవుదినం, ఇక్కడ ఆదివారం సేవలలో, చర్చిలో ప్రార్థనలు జరుగుతాయి. ఈ రోజును 1908లో మొదటిసారిగా యునైటెడ్ స్టేట్స్‌లో పాటించారు. క్రమంగా జనాదరణ పొందింది. భారతీయ మెట్రోపలిటన్ నగరాలు, చాలా కాలం తరువాత ఈ సంఘటనను గుర్తించడం ద్వారా దానిని అనుసరించాయి. భారతదేశంలో పిల్లలు తమ తండ్రులకు గ్రీటింగ్ కార్డ్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, చొక్కాలు, బంగారు హారాలు, కాఫీ మగ్‌లు లేదా పుస్తకాలు వంటి బహుమతులు ఇవ్వడంతో సాధారణంగా ఈ రోజును సంతోషంగా జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా 52 దేశాలు తండ్రుల గౌరవార్థం ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నాయి. తల్లులు గౌరవార్థంగా మాతృ వందన దినోత్సవం ఉండగా బాధ్యతకు మారు పేరుగా నిలిచే ఫాదర్స్‌డే జరుపుకుంటాం. దీని వెనుక కథ గురించి చూస్తే వాషింగ్టన్‌లోని స్పోకేన్‌లో సోనోరా స్మార్ట్ డాడ్ గురించి తెలుసుకోవాలినసందే. సోనోరాకి ఐదుగురు తోబుట్టువులు. ఆమె తల్లి ప్రసవంలో మరణించింది. అప్పట్నుంచి ఆమె తండ్రి సోనోరా, ఆమె తోబుట్టువులని ఎంతో ప్రేమతో పెంచారు. 1909లో, సోనోరా మదర్స్ సందర్భంగా ఓస్పీచ్ వింది. అప్పుడే ఆమెకు తండ్రి కూడా ఆమెకి తల్లిలా అన్ని సేవలు చేయడం గుర్తొచ్చి.. అతని నిస్వార్థ ప్రేమకి చిహ్నంగా ఫాదర్స డే జరుపుకోవాలనే ఆలోచన వచ్చింది. దీంతో స్థానిక మత పెద్దలని కలిసి మాట్లాడడంతోవారి మద్దతు కారణంగా 1910లో జూన్ 19వ తేదీన ప్రపంచంలో మొదటిసారిగా ఫాదర్స్ డే జరుపుకున్నారు. జూన్‌లో సోనోరా తండ్రి పుట్టిన రోజు. ఇదంతా చూస్తూ పెరిగిన సొనారాకి 27 ఏళ్ల వయసులో ఒక ఆలోచన వచ్చింది. తండ్రులందరిలో తన తండ్రే అత్యుత్తముడని భావించి ఆయన పుట్టిన రోజునే తండ్రులందని జన్మదినంగా జరపాలని ఆమె భావించింది. అయితే తన తండ్రి జన్మించింది జూన్‌లో అని తెలుసుగానీ ఏ రోజునో సోనారాకి తెలియదు. దీంతో తన తండ్రి జన్మించిన జూన్‌లో ఏదో ఒక రోజు ఈ వేడుకలను జరపాలని భావించింది. అనుకున్నట్టు ఆ నెలలో ఒక రోజు ఆ ఊరిలో వారందరినీ ఆహ్వానించింది. ఇది కేవలం తన తండ్రి పుట్టనరోజు కాదనీ, తండ్రులు పోషించే పాత్రను మొత్తం సమాజానికి ఇతర పిల్లలకు తెలియచెప్పే రోజని అందుకే ఈ రోజు ఫాదర్స్ డేగా జరుపుకొందామని సొనారా ప్రకటించింది. ఆ ఆలోచన గ్రామస్తులకు కూడా నచ్చడంతో అప్పటి నుంచి వారు ఆ గ్రామంలో ఈ వేడుకలు జరుపుకోవడం ప్రారంభించారు. తర్వాత ఇది పక్క గ్రామాలకు కూడా పాకింది. నెమ్మదిగా ఇది విస్తరించి 1972లో అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ఫాదర్స్‌డేని జాతీయ సెలవు దినంగా చేస్తూ జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డేగా పేర్కొంటూ చట్టంపై సంతకం చేయడం జరిగింది. ఆ తరువాత అలా అలా ఈ నాన్నల వందన దినోత్సవమునకు ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రపంచ దేశాలు నుంచి ప్రతి సంవత్సరం జూన్‌లో వచ్చే మూడో ఆదివారాన్ని పితృవందన దినోత్సవముగా ప్రకటించుకొని జరుపుకుంటున్నాయి. ఇది మొదట మతపరమైన సెలవుదినం అయినప్పటికీ, ఫాదర్స్ డే గ్రీటింగ్ కార్డ్‌లు పంపడం మరియు బహుమతులు ఇవ్వడం సాంప్రదాయం అయింది. ఒకరి తండ్రి జీవించి ఉన్నారని సూచించడానికి ఎరుపు గులాబీని లేదా అతను మరణించాడని సూచించడానికి తెల్ల గులాబీని ధరించే ఆచారాన్ని కొందరు పాటిస్తారు. ఇతర మగవారు. ఉదాహరణకు, తల్లిదండ్రుల పాత్రలను పోషించిన తాతలు లేదా మేనమామలు తరచుగా కూడా ఈ రోజున గౌరవించబడతారు. ఫాదర్స్ డే, ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటారు. ఇది మన జీవితాల్లోని తండ్రి తరపు వ్యక్తులను గౌరవించడం మరియు ప్రశంసించడం కోసం అంకితం చేయబడిన రోజు. ఈ సంవత్సరం ఫాదర్స్ డే జూన్ 19 ఆదివారంనాడు వస్తుంది. పిల్లలు, చిన్నవారు మరియు పెద్దలు తమ తండ్రులు మరియు తండ్రి తరపు వ్యక్తు పట్ల తమ ప్రేమ అభిమానం కృతజ్ఞత మరయు గౌరవాన్ని మనఃపూర్వకంగా వ్యక్తం చేయడానికి కుటుంబాలు మరియు సమాజాన్ని రూపొందించడంలో వారు ఎదుర్కొనే సమస్యలు, వాటిని అధిగమించే క్రమంలో వారు పోసిస్తున్న కీలక పాత్రను గుర్తించే సమయం ఇది. ఈ ప్రపంచంలో తండ్రి తన సంతానానికి ఇచ్చినంత మద్దతు ఎవరి దగ్గర నుంచి అందదనటంలో అతిశయోక్తి లేదు. బాల్యం నుంచి మీరు జీవితంలో స్థిరపడి ఉద్యోగం చేసే వరకూ ఆయన మీకు ప్రతిచోట, ప్రతి విషయంలోనూ సపోర్ట్ చేస్తూనే వుంటారు మీ ప్రతి అడుగులో బాసటగా నిలుస్తారు. ఎల్లప్పుడూ మనకు వెన్నుదన్నుగా ఉంటారు. మనకు రెక్కలు వచ్చిఎగిరిపోతున్నా.. కింద పడిపోతామేమోనని.. మన లక్ష్యాల సాధం చేందుకు వెనకాలే ఉంటారు. అమ్మపడే కష్టాలను మనం చూడగలం, కానీ, నాన్న పడే కష్టాలను మనకి కనపడనీయకుండానే పెంచుతాడు. నాన్న, చిన్న వయసు నుంచే బెత్తం పట్టుకుని ఉండే సరికి అతడ్ని చూడగానే స్కూల్లో మాస్టార్ని చూసినట్టుగా నాన్నేంటి అమ్మ అలా ఉంటారని అమ్మకి కంప్లైంట్ చేస్తాం. కానీ అతని వయసు వచ్చే వరకూ తెలియదు నాన్న అలా ఎందుకు ఉంటున్నారనేది. అమ్మ గారం చేసి నేను గారం చేస్తే ఎలా.. పిల్లలు ఎదగాలంటే భయం ఉండాలి. భయపెట్టాలనే విషయాన్ని కనిపెట్టినట్టుగానే ఆయన లేని కోపమనే ముసుగుని వేసి మన ముందు ఓ చిన్న హిట్లర్‌లా మారతాడు. అంతలా బెదిరించే నాన్న మనం ఒక్క క్షణం ఇంట్లో లేకపోయేసరికి చిన్నపిల్లాడిలా మారి ఎక్కడికి వెళ్ళారు. మళ్లీ రారే? అన్నట్లు గుమ్మం దగ్గరే పచార్లు చేస్తూ ఎదురు చూస్తారు.

## విజనరీ నేత చంద్రబాబు నాయుడు

రాయచోటి, ఏప్రిల్ 20ప్రభాత వార్త



విజనరీ గల నేత నారా చంద్రబాబు నాయుడు పాలన ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో టిడిపి నాయకుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పరుగులు పెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు, సీఎం జన్మదినం సందర్భంగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్లు, పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఇలాంటి ముఖ్యమంత్రి పదకాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో అన్నమయ్య నూతన జిల్లాలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం చేపట్టడం ప్రతి ఒక్కరూ ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రాయచోటి చుట్టుపక్కల 12 మండలాల లోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అతి త్వరలో కిటికీలు కేర్ యూనిట్ నిర్మాణం పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బెడ్ల సంఖ్య పెంచి అన్ని వసతులతో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

మదనపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. తొలిత జెసిఎం చర్చిలో ప్రార్థన లు జరిపి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పలు వార్డుల్లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. బెంగళూరు బస్టాండ్ లో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ పేదల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెల విద్యాసాగర్ టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఏ మస్తాన్, హజ్ కమిటీ సభ్యులు పటాన్ ఖాదర్ ఖాన్, పూ లకుంట హరి, సంషీర్, రఘుపతి నాయుడు, బాలకృష్ణ ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి డాన్స్ రెడ్డప్ప మల్లికార్జున్ నాయుడు నాగమణి పులి మహాలక్ష్మి జీవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

ముద్దనూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:



మండలంలోని చర్చిలలో క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. సిఎస్ఐ, ఎస్పీజీ, ఆర్ సి ఎం, మన్న హెబ్రోన్ ఆయా చర్చిలలో క్రైస్తవులకు పాస్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఈస్టర్ వేడుకల ఆవశ్యకతను వివరించారు. ఎల్ ఎమ్ కాంపౌండ్ ఆవరణలో చిన్నారులు, యువకులు, మహిళలు రంగులు చల్లు కుంటూ, డ్యాన్సులు వేస్తూ సంబరాలు నిర్వహించారు. కబడ్డీ, రన్నింగ్, లాంగ్ జంపు, లెమన్ స్పూన్, ఇన్ ఔట్, పిస్తి పిస్తి వంటి పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వేణుగోపాల సమి బ్రహ్మోత్సవాలు

కురబలకోట ఏప్రిల్ 20 ప్రభాతవార్త

తెట్టు గ్రామంలో వెలసిన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుంచి అంకురార్పణలతో ప్రారంభమవుతాయని ఆలయ అధికారి నిర్వాహకులు తెలిపారు. ఈనెల 22న జజస్తంభం తొలి పూజ ధ్వజారోహణం 23న హనుమంతు వాహనం 24న సింహ వాహనం 25న శేష వాహనం 26న ధ్వజ వాహనం 27న కళ్యాణోత్సవం అదే రోజు రాత్రి గరుడోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు 28న బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తారని మే రెండవ తేదీతో భాష కాల స్వామి రథోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఈవో ఎద్దుల మునిరాజు తెలిపారు.

## లక్ష్య కార్డియాక్‌లో 48వ ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :



ప్రతి నెల మూడవ ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని హోమస్ పేటలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం 48వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 38 మంది రోగులను ఉచితంగా పరీక్షించి వీరిలో 18 మందికి ఉచితంగా ఇసిజి, 8 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు.

## షేక్ అరీఫ్ మృతి చెందడం చాలా బాధాకరం

చిన్నమండెం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :



రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, రోడ్డుప్రమాదంలో మృతిచెందిన లక్కిరెడ్డిపల్లి మండలం, అప్పకొండయ్యగారి పల్లి గ్రామం, చింతకుంటవారిపల్లెకు చెందిన షేక్ అరీఫ్ భౌతిక కాయానికి నివాళర్పించారు. షరీఫ్ అంత్యక్రియలు ఆదివారం చిన్నమండెం మండలంలోని మల్లూరు కస్పా నందు జరగగాయి. అరీఫ్ పార్థివదేహానికి రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. షేక్ అరీఫ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవమానాలు భరించలేకనే వైదొలుగుతున్నాం

కాంగ్రెస్ నేతలు తిరుపాల్ రెడ్డి, శివ

పులివెందుల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



గత కొంతకాలంగా అవమానాలు, చీత్కారాలు భరించలేకనే కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలగుతున్నట్లు ఆ పార్టీ నాయకులు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మంజుల శివలు పేర్కొన్నారు. ఆ మేరకు పార్టీ పదవులకు సభ్యత్వానికి రాజీనామాలు చేసి తమ రాజీనామా పత్రాలను అధిష్టానానికి పంపినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే నాయకులకు విలువ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టే ప్రతి కార్యక్రమంలోనూ ముందంజలో ఉన్నామన్నారు. ఒకరిద్దరు స్వార్థపరుల మాటలు విని కాంగ్రెస్ పార్టీ పెద్దలు మమ్మల్ని పక్కన పెట్టడం బాధిస్తుందన్నారు. ఇది ఇలా ఉండగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ పదవులు కేటాయించిందన్నారు. ఇందులో తమకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీంతో తాము తీవ్ర మనస్థాపానికి గురై పార్టీని వీడుతున్నట్లు వారు వెల్లడించారు.

## అన్ని వసతులతో ప్రత్యేక సదుపాయాలు

యర్రగుంట్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రైల్వేలోకో పైలట్ అండ్ గార్డ్స్ 8 గంటల ప్రయాణం చేసి ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ఇక్కడ వారు విశ్రాంతి తీసుకోవడమే దీని ప్రధాన కారణం. మొదటగా 2022వ సంవత్సరంలో 97 లక్షలతో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించామని ఇప్పుడు ఫస్ట్ ఫ్లోర్లో కోటి 37 లక్షలతో మహిళలకు పురుషులకు వేరు వేరుగా అన్ని వసతులతో విశ్రాంతి గది నిర్మించడం జరిగిందని తెలిపారు. ఇక్కడ అన్ని సౌకర్యాలతో విశ్రాంతి యోగా లైబ్రరీ లోకో పైలెట్లకు అవగాహన కోసం సూచనలు ఇచ్చే ప్రత్యేక రూమ్ అన్ని రకాల సౌకర్యాలు వారికి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 60 లక్షల రూపాయలతో ఎర్రగుంట్ల లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి జూన్ కల్లా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం సుధాకర్ తో పాటు సీనియర్ డి ఇఇ వీరయ్య, చీఫ్ క్రూప్ కంట్రోలర్ సిద్దు సాహెబ్ ఎడిఇయన్ రాధాకృష్ణ ఆర్పిఎఫ్ సిఐ శ్రీనివాసులు చీఫ్ లోకో ఇన్స్పెక్టర్ బాబాజాన్, మధుసూదన్, వి ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ..

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 20, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా ఘనంగా ఆదివారం పుట్టిన రోజు వేడుకలు రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొలిమి పకీరయ్య, బిజెపి మండల అధ్యక్షులు కొండూరు వెంకటరామ రాజు, కావలి ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి గోవిందు వెంకటేష్, అహ్మద్, పెయింటర్ భాస్కర్, రవీంద్ర చంద్ర రవీంద్ర సంజీవ రాజు సి ఎల్ రాజు, కార్తిక్, చిన్నప్ప, సయ్యద్ మసూద్, ముత్యార్ అహ్మద్, సునీల్, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

జమ్మలమడుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



అగ్నిమాపక కేంద్రం అధికారి ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు 7వ రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వి.విజయశేఖర్ వెటర్నరీ సూపరింటెండెంట్ కేంద్రానికి రాగానే సిబ్బంది అగ్నిమాపక పరికరాలు గురించి వివరించడం జరిగింది. ఇక్కడికి వచ్చిన ప్రజలకు అందరికీ అగ్ని ప్రమాదాల గురించి వివరించడమైంది. గృహాలలో గ్యాస్ ప్రమాదాలు విద్యుత్తు ప్రమాదాలు ఎలా జరుగుతాయో వివరించడం జరిగింది. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలా దానిని ఆర్పాలనేది వారికి చూపించారు. అగ్ని ప్రమాదాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు.

## ఘనంగా 75వ జన్మదిన వేడుకలు

జమ్మలమడుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ఆదేశాల మేరకు జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, హాస్పిటల్స్ సిబ్బంది తెదేపా మండల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ

జమ్మలమడుగు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



ఏపీ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణను అమలు పరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వై.చిన్నయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పెదపసుల మోటు నుంచి పాత బస్టాండులోని అంబేద్కర్ విగ్రహం వరకు ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విజయ సారధి, కోట్లాది బహుజనుల గొంతుక, ఆరోగ్యశ్రీ స్ఫూర్తి ప్రదాత, వృద్ధుల వితంతువుల ఆసరా, వికలాంగుల పెన్నిధి, ఉద్యమాల సూరీడు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బాల ఓబయ్య, ఎంఎస్పీ సీనియర్ నాయకులు పుట్టా రవి, బొంతల ఓబులేసు, వెంకట సుబ్బయ్య, సుబ్బగాళ్ల నరసింహులు, మారెన్న, సహదేవుడు, ఆర్.సుబ్బరాయుడు, నరహరి, చంద్రుడు, రామసుబ్బన్న, సుబ్బరాయుడు, జి.సుబ్బరాయుడు, శివ రాముడు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఓబులేసు, అంజి, మురళీ, శంకర్, చందు, ఎంఈఎఫ్ నాయకులు కొండయ్య, ఎన్.సి.ఓబులేసు, కిరణ్, నరసింహా, బేడబుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు నల్లప్ప, సాయి పాల్గొన్నారు.

## ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్

ఎడ్యుకేషన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

యుటియఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు తెలిపారు. ప్రభుత్వ విద్య బలోపేతమే బాధ్యతగా, పాఠశాలల పరిరక్షణ పరమావధిగా, బడుగు, బలహీన వర్గాలకు బాసటగా, నాణ్యమైన విద్యను బోధించుటకు అవసరమైన నవతరం ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా డీయస్సి బోధనలో ఉభయ రాష్ట్రాలలో ఉద్దండులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంచే ఉచిత డీఎస్సి కోచింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆర్థిక అడ్డంకులు అధిగమించి, ఉపాధ్యాయ ఉద్యోగమే ఊపిరిగా తలచిన అభ్యర్థులకు అండగా వారి కలలను సాకారం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటియఫ్ నిర్వహిస్తున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఈనెల 24వ తేదీ గురువారం, ఉదయం 9:30 నిమిషాలకు ఫ్రీ డెమో తరగతులను నిర్వహిస్తున్నట్లు ఈ తరగతులకు కడప జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ శంషుద్దీన్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 23వ తేదీ లోపు కె.నరసింహ రావు : 9440384701 గాజులపల్లి గోపీనాథ్ : 9885125056 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ కాగలరని తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఎస్.ఏజాస్ అహమ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ జిల్లా సీనియర్ నాయకులు పి.చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

ఒంటిమిట్ట ఏప్రిల్ 20 ( ప్రభాతవార్త)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన 75వ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రమైన ఒంటిమిట్ట కూడలిలో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి ఇన్చార్జ్ గజ్జల. నరసింహారెడ్డి, ఏ1కాంట్రాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ, కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు, డాక్టర్ శివకుమార్, న్యాయవాది ఆదినారాయణ రావు, మోలాలి, చామ. సుబ్బారెడ్డి, చింత గింజల. సుబ్రహ్మణ్యం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సంబరాలు



పెనగలూరు ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా అన్నమయ్య పెనగలూరు మండలంలోని టిడిపి కార్యాలయం నందు మండల టిడిపి అధ్యక్షులు ఏంజెర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏంజెర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆయన కలలు సంపూర్ణం కావాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నీరుగట్టు యానాదయ్య, కత్తి సుబ్బరాయుడు, కాలిచప్పిడి యానాది, బందెల నవీన్, కాకి శ్రీరాములు, డాక్టర్ రామకృష్ణ, మారంరెడ్డి లక్ష్మీనరసయ్య, మల్లయ్య, పిచ్చయ్య, శ్రీరామ సుబ్బయ్య, పాపిగారి రామయ్య , తాటిబోయిన ధనయ్య ,షేక్ షామీర్ భాష, కోలా మురళి, వీరాపల్లి హరిప్రసాద మరియు టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కడప పెద్ద దర్గాలో ప్రార్ధనలు

ఒంటిమిట్ట ఏప్రిల్ 20 ( ప్రభాతవార్త)



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన 75వ పుట్టినరోజు వేడుకలను ఒంటిమిట్ట మండల నాయకులు ఆదివారం కడప పెద్ద దర్గాలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల టిడిపి మైనార్టీ అధ్యక్షుడు గఫూర్ రెహమాన్ తన అనుచరులతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి పుట్టిన రోజులు జరుపుకోవాలని అల్లాను ప్రార్థించడం జరిగింది. ఈ ప్రార్థనా కార్యక్రమంలో నరకాటి పల్లి మాజీ సర్పంచ్ బి నాగరాజు, తెలుగు యువత నాయకుడు రవిశంకర్, పెద్ద సుబ్బయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవనం ఓ స్ఫూర్తిదాయకం

బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్

మదనపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవనం ఓ స్ఫూర్తిదాయకమని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తెలిపారు. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని శ్రీకృష్ణ రెసిడెన్సీ లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి కదిరి మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు మిట్ట పార్థసారధి, రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రమణ్యం లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకుల మధ్య జీవనాన్ని సాగించి అత్యున్నత శిఖరాలకు పైన సాగించిన డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి మాత్రమే కాదు యావత్ భారతావని తమ సొంత ఆస్తిగా చెప్పుకోదగిన వ్యక్తి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి వేడుకల జిల్లా కన్వీనర్ ఆనంద్ గజపతిరాజు జిల్లా ప్రధాన కార్యదర్శులు, ఎల్లంపల్లి ప్రశాంత్, కృష్ణమూర్తి, కృష్ణ యాదవ్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు పిల్ల స్వామి నాయక్, అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, కో కన్వీనర్ మధు, బర్నేపల్లి రవికుమార్ నరేంద్ర కుమార్ రెడ్డి, బండి ఆనంద్, సత్య, సునీత, బాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 75వ జన్మదిన వేడుకలు

మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఆదివారం మదనపల్లె జ్ఞానంబిక డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా జ్ఞానంబిక విద్యాసంస్థల కరస్పాండెంట్ గురుప్రసాద్ మాట్లాడుతూ సామాన్య మధ్యతరగతి రైతు కుటుంబం నుండి వచ్చిన చంద్రబాబు నాయుడు, యువత, విద్యార్థులు, మహిళలు, రైతుల ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగిన ఆర్థిక వేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉత్తన్న, రాజేష్, వి. రెడ్డి ప్రసాద్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు మళ్లీ జన్మించిన రోజే ఈస్టర్

వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ నిషార్ అహ్మద్



ప్రార్థనలో పాల్గొన్న నాయకులు

మదనపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఏసుక్రీస్తు మళ్లీ జన్మించిన రోజే ఈస్టర్ అని నియోజకవర్గ వైకాపా కన్వీనర్ నిషార్ అహ్మద్ తెలిపారు. ఆదివారం ఈస్టర్ సందర్భంగా మదనపల్లె మండలం గుడిసెవారిపల్లి దిశీ సెయింట్ జాన్స్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు, స్థానిక క్రిస్టియన్లు, వైసిపి నాయకులు నిస్సార్ అహమ్మద్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. పవిత్ర ఈస్టర్ రోజున ఏసుక్రీస్తు ఇచ్చిన అపూర్వ సందేశం మనుషుల జీవితాల్లో కూడా ప్రేమ, శాంతి, సంతోషం ఎప్పటికీ వర్ధిల్లాలని ఆయన తెలిపారు. ప్రతి రోజు నూతన జీవన సందేశంగా మనుషులు వర్ధిల్లాలనే ఏసుక్రీస్తు బోధనలు ప్రతిఒక్కరూ పాటించాలని కోరుకున్నారు. సెయింట్ జాన్స్ చర్చిలో నిర్వహించిన ఈస్టర్ వేడుకలలో ఫాస్టర్ ఆర్ మేరీ, సెక్రటరీ మార్టిన్, అజయ్, కౌన్సిలర్ పాల్ చంద్రశేఖర్, యూనస్, మల్లికార్జున, మహేష్, ఈశ్వర్ నాయక్. శారద రెడ్డి, నాగమణి, సాదిక్, యాసిన్, అబ్దుల్లా, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో పాల్గొన్న అతికారి కృష్ణ

సిద్ధవటం ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మండలంలోని ఖాజిపల్లె గ్రామంలో ఆదివారం గంగమ్మ అమ్మవారి జాతర సందర్భంగా జనసేన పార్టీ నాయకులు నిమ్మకాయల జగన్మోహన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నేత అతి కారి కృష్ణ ఆదివారం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి అమ్మవారి అనుగ్రహం ఉండాలని రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎలలేని కృషి చేస్తున్నారని మే నెల ,2 తేదీన రాష్ట్ర ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాక శుభ పరిమాణం అని రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసంధానంతో అభివృద్ధి వైపు నడుస్తూ ఉంటే వైసిపి ప్రజా ప్రతినిధులు రోజుకో మాట, పూటకో మాట మాట్లాడడం విడ్డూరంగా ఉందని వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి ఏమాత్రం జరగలేదని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రతి ఒకటి అమలవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అతి కారి చిన్న వెంకటయ్య పిగంగయ్య మహబూబ్ బాషా విజయ్ చలపాటి చంద్ర సుధా మురళి హరి రాయల్ పి వెంకటకళ్యాణ్ కూటమినేతలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

పెద్దమండెం ఏప్రిల్ 20 ప్రభాతవార్త



స్వర్ణాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం పెద్దమన్యంమండలంలో తెలుగుదేశం నాయకులు ఘనంగా జరుపుకున్నారు అలుపెరుగని నాయకుడు నవ్యాంధ్ర సృష్టికర్త అమరావతి రాజధాని రూపశిల్పి భావి భవిష్యత్ తరాలకు ఆలోచన శైలి అభివృద్ధి ప్రదాత సంపద సృష్టికర్త జనం మెచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ కొనియాడారు. జి శంకర్ నాయకత్వంలో పెద్దమండెం బస్టాండ్ కూడలిలో తెలుగుదేశం పార్టీ జెడా ఎగురవేసి చంద్రబాబు నాయుడు ఫోటోకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారా శ్రీనివాసులు ఓబులేసు రఘునాథ యుగంధర్ రెడ్డి శివారెడ్డి మధు పెద్దన్న తులసీధర్ సహబీర్ బబ్జాన్ పైసా వలి రెడ్డి భాష తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

## అంగళ్లలో చంద్రబాబు వేడుకలు

కురబలకోట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త



జన్మదిన వేడుకలు చేస్తున్న దృశ్యం

అంగళ్లు బస్టాండులో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాలను సమపాలలో తీసుకెళ్లి నేత నవ్యాంధ్ర దర్శనికుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు ఈ సందర్భంగా 75వ పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేశారు. పలువురు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వైజి సురేంద్ర, మాజీ ఎంపీపీలు వెంకటరెడ్డి మాజీ కన్వీనర్లు రాఘవరెడ్డి ఎల్లారెడ్డి ఓటికొండ రెడ్డి శేఖర్ డి ఆర్ వెంకట రమణారెడ్డి రాజారెడ్డి, తిమ్మ రాయుడు రెడ్డప్ప మాజీ ఎంపీపీ కుళ్లాయప్ప రాజారెడ్డి రెడ్డప్ప రెడ్డి శ్రీనివాసులు ఎం వల్లి, మండ్యం వెంకటరమణారెడ్డి కోతల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

పీలేరు ఏప్రిల్ 20 ప్రభాతవార్త



పీలేరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పీలేరులో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం పీలేరులో నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, నల్లారి అభిమానులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## రక్తదానం ప్రాణదానం తో సమానం

కురబలకోట ఏప్రిల్ 20 ప్రభాతవార్త



శిబిరంలో రక్తదానం చేస్తున్న దృశ్యం

మిట్స్ కళాశాలలో ఆదివారం మిట్స్, ఎస్వీఎస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ భాష మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదానంతో సమానం అన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న గర్భిణీలకు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి రక్తదానం ఎంతో అవసరం అన్నారు. రక్తదాతలు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తే ఉండేందుకు బ్లడ్ బ్యాంకుల్లో నిల్వ చేయడం అవసరం. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో 145 మంది విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని రక్తదానం దానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పన బ్లడ్ బ్యాంక్ సెంటర్ డాక్టర్ చెన్నయ్య ఎన్ఎస్ఎస్ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కురబలకోట లో స్వచ్ఛ దివస్ స్వచ్ఛ ఆంధ్ర

కురబలకోట ఏప్రిల్ 20 ప్రభాతవార్త



మండలంలో శనివారం స్వచ్ఛ దివస్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో గంగయ్య మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తో మంచి ఆరోగ్యం వస్తుందన్నారు పరిసరాలను మహిళలు నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంగళ్లో బస్టాండ్లో విద్యార్థులు గ్రామపంచాయతీ సిబ్బంది స్వచ్ఛ దివాస్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు పురవీధుల్లో విద్యార్థులు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలను అవగాహన కల్పిస్తూ ర్యాలీలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగళ్లు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్ రెడ్డి అంగళ్లు గ్రామ సెక్రటరీ టి ఉదయ్ కుమార్ గ్రామ సెక్రటరీ రామప్ప నాయుడు కురబలకోట గ్రామ సెక్రటరీ శేషగిరి కుమార్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మట్టి అక్రమ రవాణాపై రెవెన్యూ అధికారుల కొరడా

కురబలకోట ఏప్రిల్ 20 ప్రభాతవార్త

కురబలకోట మండలంలో అంగళ్లు పంచాయతీ అక్రమంగా చెరువులోని మట్టిని అక్రమ రవాణాను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. అక్రమార్కులు వీఆర్వో ఖాదరభాషపై దౌర్జన్యానికి పాల్పడ్డారు దీంతో వీఆర్వో ఖాదరభాష పోలీసుల సహకారంతో ఏడు ట్రాక్టర్లు రెండు జెసిబి లు సీజ్ చేసి ముదివేడు పోలీస్ స్టేషన్తకు తరలించారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నాయకుల ఒత్తిడికి తలవగ్గని అధికారులను ప్రజలు రైతులు అభినందిస్తున్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

సిద్ధవటం ఏప్రిల్ 20 ప్రభాతవార్త



సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, భాకరాపేటలో మూడు రోడ్ల కోడలి నందు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పార్టీ సీనియర్ నాయకులు, కాడే చెంచయ్య నాయుడు, పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనై జింగ్ సెక్రెటరీ వెంకటసుబ్బయ్య, పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, పార్లమెంటరీ కార్యదర్శి నాగ మునిరెడ్డి, పార్లమెంటు బీసీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్ యాదవ్, రాజంపేట టిడిపి అసెంబ్లీ అధికార ప్రతినిధి రామమోహన్ నాయుడు, అవ్వారు రాజారాం, రాజా నాయుడు, మల్లు వెంకటసుబ్బారెడ్డి, నిత్యపూజకోన చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి, నాగభూషణం నాయుడు, బాలినేని సుబ్బరాయుడు, ఓబులేసు నాయుడు, సిద్దయ్య నాయుడు, శివకుమార్ నాయుడు, కాడే శ్రీనివాసులు నాయుడు, బండి ఓబులేష్, మరియు మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి దేవర మహోత్సవ బోనాలు




**మైదుకూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
మైదుకూరు అంకాలమ్మ తల్లి దేవర తిరుణాల మహోత్సవంలో భాగంగా ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయం చేరుకొని బోనాలతో పాటు కానుకలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి మొక్కుబడులు చెల్లించారు. ఆలయ తిరుణాల మహోత్సవంలో ఆలయ ముఖ ద్వారం భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీకృష్ణదేవరాయలు సర్కిల్ నుండి అమ్మవారి విద్యుత్ కటౌట్లు, పాత మార్కెట్ సర్కిల్ రోడ్డు నుండి ఆలయం వరకు విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు. సాయంత్రం ఆలయ సన్నిధిలో గుండ్లు ఎత్తు పందెములు జరిగాయి. పెద్ద గుండు బహుమతి (20 తులాల వెండి) గోశాను పల్లె చందు డోన్ మండలం కర్నూలు జిల్లా గెలుచుకున్నాడు. చిన్న గుండు బహుమతి (పది తులాల వెండి) మాధవరం శేఖర్ ఫాభి ల్ మండలం కర్నూలు జిల్లా గెలుచుకున్నాడు. అనంతరం నంద్యాల రోడ్డు పాతూరు గ్రామం పెద్దమ్మ తల్లి వీధి నుండి సుడిబండి ఉత్సవంతో వనిపెంట రోడ్డు శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి దేవాలయం వరకు దారి పొడవునా భక్తుల కోలాహల నడుమ సుడిబండిని నడిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు ప్రజలు, కార్యనిర్వాహకులు, చంద్రశేఖర్, శీలం పుల్లయ్య, వెంకటరమణ, సుబ్బారావు, భూమిరెడ్డి నాగేంద్ర, సుబ్బారావు, రాము, బాలాజీ, చంద్రశేఖర్, లక్ష్మయ్య, బుజ్జి బాబు, సుబ్బరాయుడు, వీర భాస్కర్, శ్రీనివాసులు, సతీష్, సాయి, నాగార్జున, సుధీర్, సుధాకర్, సుదర్శన్, సందీప్, పవన్, సునీల్, హరీష్, సుధాకర్, శివ, వెంకటసుబ్బయ్య, వీరప్రసాద్, వాసు, రమాకాంత్, విజయ్, సిద్దు సాయి, చరణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రేగళ్ళు క్రికెట్ టోర్నీ విజేతగా గణేష్ జట్టు



విన్నర్, రన్నర్ జట్లతో నిర్వాహకులు ఎలిచెలమల షామీర్

**పీలేరు ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**
పీలేరు మండలం, రేగళ్ళులో జరిగిన క్రికెట్ టోర్నీలో మాన్సూర్ గణేష్ జట్టు విజేతగా నిలిచింది. రేగళ్ళులో గత 3 రోజులుగా నిర్వహించిన రేగళ్ళు ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నీలో నాలుగు జట్లు పోటీపడ్డాయి. ఫైనాలల్స్ లో మాన్సూర్ గణేష్ జట్టు, లియాకత్ జట్లు పోటీపడ్డాయి. చివరికి మాన్సూర్ గణేష్ జట్టు 2 వికెట్ల తేడతో లియాకత్ జట్టు పై గెలుపొందింది. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న లియాకత్ జట్టు 7 ఓవర్లకి 51 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. తదుపరి బరిలో దిగి బ్యాటింగ్ చేసిన గణేష్ జట్టు 6.5 ఓవర్లలో 53 పరుగులు తీసి 2 వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది. గెలుపొందిన జట్టుకి మొదటి బహుమతి రూ.10,116/ రెండవ బహుమతి రూ.7,116/ లు నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను టోర్నీ నిర్వాహకులు ఎలిచెలమల షామీర్, లియాకత్ అందించారు. అలాగే బెస్ట్ బ్యాట్స్మెన్ గా భాను, బెస్ట్ బౌలరుగా బి. భాను ట్రోఫీలు అందుకున్నారు. ఈ టోర్నీకి అంపైర్లుగా షమీవుల్లా, విజయ శేఖర్ రెడ్డి, మణికుమార్ వ్యవహరించారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



ఎన్టీఆర్ ఘాట్ లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

**తంబళ్లపల్లె ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
తంబళ్లపల్లె మండల కేంద్రంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు వేడుకలు స్థానిక టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఎన్టీఆర్ ఘాట్ లో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటం ముందు భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సిద్దమ్మ, మండల స్థాయి నాయకులు దేరంగుల చంద్ర, తులసీదర్ నాయుడు, బేరి శ్రీనివాసులు, ఉత్తమ రెడ్డి, రామచంద్ర, సోమశేఖర్, జగదీష్, నాగేంద్ర నాయుడు, ధన శేఖర్, రాజశేఖర్, రెడ్డప్ప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గం నాయకులు పురుషోత్తం, బాలకృష్ణారెడ్డి, వీరాంజనేయులు, వెంకట్ రెడ్డి, బాలాజీ, నరసింహులు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా బాణసంచా పేల్చి అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.

# జేఈఈ మెయిన్స్‌లో భాష్యం విద్యార్థికి 40వ ర్యాంక్

**మదనపల్లె క్రైమ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త.**



మదనపల్లె భాష్యం స్కూల్ పూర్వ విద్యార్థి షేక్ అబ్దుర్ రహీమ్ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో40 వ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ దుర్గ ప్రసాద్ తెలిపారు. శనివారం విడుదలైన ఫలితాల్లో జాతీయ స్థాయిలో 99.97 పర్సంటైల్ తో 40వ ర్యాంక్ సాధించాడు. అబ్దుర్ రహీమ్ ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు. మదనపల్లి భాష్యం పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి, పదో తరగతిలో అత్యధికంగా 585 మార్కులు సాధించాడు. అనంతరం ఇంటర్మీడియట్ ను గుంటూరులోని భాష్యం కళాశాలలో చదివి 987 మార్కులు సాధించాడు. జేఈఈ మెయిన్స్‌లో దేశ స్థాయిలో 40వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటడం సంతోషం గా ఉందన్నారు. అబ్దుర్ రహీమ్‌ను జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మణ్, ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, హెచ్ఎం స్రవంతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. అబ్దుర్ రహీమ్ సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.

# వాసన్ ఐకేర్‌చే శరత్ కుమార్ రాజుకు సత్కారం

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )**
వాసన్ ఐ కేర్ హాస్పిటల్ తిరుపతి లో ఆదివారం జరిగిన సమావేశముకు ముఖ్య అతిధిగా, రాజంపేట కు చెందిన ప్రముఖ న్యాయవాది, అఖిల భారత క్షత్రియ సంఘము ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు శరత్ కుమార్ రాజు విచ్చేసారు. వీరికి వాకర్స్ సభ్యులు స్వాగతించారు. వాసన్ ఐ కేర్, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఆనంద నాయక్, డిప్యూటీ జనరల్ మేనేజర్ షోకత్ అలీ, పి ఆర్ ఓ వెంకటేష్ మరియు స్టాఫ్ స్వాగతించారు.వాసన్ ఐ కేర్ చేసిన సేవలను గుర్తించి కోనేటి రవిరాజు ఘన సన్మానం చేసారు. శరత్ కుమార్ రాజు , చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, అంజనరాజు, శివరాం రాజు, వెంకటయ్య నాయుడు గార్లుచేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి సన్మానించారు. శరత్ మాట్లాడుతూ మానవ జన్మ కు కన్ను చాలా ముఖ్యం. షుగర్, బీపీ కంట్రోల్ ఉంచుకొంటే కంటికి వత్తిడి లేకుండా ఉంటుందన్నారు. అన్ని అవయవాల కంటే కన్ను ముఖ్యం. "సర్వేంద్రీ యానామ్ నైనం ప్రధానం" ప్రతి ఒక్కరు రోజుకు 45నిముషాలు నడకతో బీపీ షుగర్ కంట్రోల్ ఉంటే ఆరోగ్యంగా ఉంటారని శరత్ తెలియ చేసారు.



# క్రీస్తు పునరుత్థానమే ఈస్టర్ పండుగ..




ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులకు ఏసుప్రభు గురించి బోధిస్తున్న ఫాస్టర్

**లక్కిరెడ్డిపల్లి : ఏప్రిల్ 20 ప్రభాతవార్త**
మండలంలోని క్రైస్తవులందరూ ఆదివారం నాడు ఈస్టర్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పండగ సందర్భంగా మండలంలోని అన్ని చర్చిలు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. మానవాళి కోసం సిలువలో ప్రాణత్యాగం చేసిన ఏసుక్రీస్తు చనిపోయిన మూడో రోజు సమాధి నుంచి తిరిగి లేచిన రోజున ఈస్టర్ పండగ జరుపుకుంటారని రెవరెండ్ ఫాదర్ విజయ్ మోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి, లూథరన్ చర్చి, మిస్పా చర్చి , మద్దిరేవుల చర్చిలలో ఈస్టర్ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ విజయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలను ఆరాధనను నిర్వహించారు. అనంతరం క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన రోజు ఈస్టర్ అని క్రైస్తవులంతా కూడా పునరుత్థాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని ఆయన అన్నారు. ప్రభువు చూపించిన శాంతి సహనం పరస్పర సహకార గుణాలతో అన్ని వర్గాల వారు జీవించాలని ప్రభువు శాంతి సందేశాన్ని అందించారు. ఈస్టర్ పండుగ సందర్భంగా 40 రోజులపాటు ఉపవాసాలు ఉన్న విశ్వాసులు పొదుపు చేసిన ఆహార పదార్థాలు,నగదు, వస్త్రాలను పేదలకు దానం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కథోలికా క్రైస్తవ విశ్వాసులు భక్తులు పాల్గొన్నారు.

# తేక్వాండో సాధనకు ప్రారంభించిన ఇండోర్ ఆడిటోరియం




**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
టేక్ వాండో ఇంటర్నేషనల్ మాస్టర్ సలీం ఆధ్వర్యంలో తేక్ వాండో సాధనకు అన్ని సౌకర్యాలు సమకూర్చి ఇండోర్ ఆడిటోరియంను ఆదివారం ప్రారంభించినట్లు సలీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ప్రొద్దుటూరు పట్టణంలో పిల్లలకు తేక్ వాండో శిక్షణ అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా సాధనకు అనుకూలంగా ఉండే విధంగా ఇండోర్ ఆడిటోరియంను ప్రారంభించామని తెలిపారు. ఇండోర్ ఆడిటోరియంలో సాధన సామర్థ్యాన్ని వెలికి తీస్తుందని అనంతపురం జిల్లా థైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సాయిబాబా తెలిపారు. మై స్పేస్ థైక్వాండో అకాడమీ ఓపెన్ ఆడిటోరియాన్ని అకాడమీ డైరెక్టర్, చీఫ్ కోచ్ మాస్టర్ సలీం తల్లి బషీరున్నీసా ప్రారంభించారు. అదే విధంగా ప్రాక్టీసు స్పేస్ ను కడప జిల్లా థైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ నాయబ్ రసూల్, ఎక్యూప్మెంట్స్ రాక్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ గౌరవ సభ్యులు బేపారీ జాకీర్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా థైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సాయిబాబా మాట్లాడుతూ ఓపెన్ ఆడిటోరియంలో సాధన చేయడం ద్వారా త్వరగా వృద్ధి లోకి రావచ్చని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రొద్దుటూరు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా రాణించాలని తెలిపారు. అకాడమీ డైరెక్టర్ సలీం మాట్లాడుతూ తాము అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నందు గత 15 సంవత్సరాలుగా శిక్షణ ఇస్తున్నామని, వేల సంఖ్యలో పిల్లలకు శిక్షణ ఇచ్చామని, పలు టోర్నమెంట్ లో పతకాలు సాధించారని వివరించారు. త్వరలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ కోచ్ మహబూబ్ బాష, ఇన్స్ట్రక్టర్లు ఇస్మాయిల్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం పుట్టిన రోజు వేడుకలు

## 75 కేజీల భారీ కేక్ కట్ చేసిన తెలుగు తమ్ముళ్లు

**పులివెందుల,ఏప్రిల్20,ప్రభాత వార్త:**
పులివెందుల పట్టణంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలను నియోజక వర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 75 కేజీల భారీ కేక్‌ను బీటెక్ రవి కట్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఒక నవ యువకుడిగా రాష్ట్ర భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని, సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ దేవుని కోరుకుంటున్నా అని అన్నారు. అదే విధంగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాము అని ఇప్పటికే ఉచిత గ్యాస్,పింఛన్లు 4 వేలు పెంచి ఇస్తున్నాం మెగా డిఎస్సి విడుదల చేశాం తొందరలోనే తల్లికి వందనం,రైతు భరోసా కూడా ఇవ్వడం జరుగుతుంది. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని మేము నెలబెట్టు కుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరి వెంకట్రామిరెడ్డి, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు శశి భూషణ రెడ్డి,తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# ఘనంగా చంద్రబాబు జన్మదినోత్సవం



**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుకలు రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలి సుబ్బారెడ్డి చే ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, చంద్రబాబు 75వ జన్మదినోత్సవ కేకును పోలి సుబ్బారెడ్డి కట్ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మనుబోలు వెంకటసుబ్బయ్య, పసుపులేటి సుధాకర్, మురళి ఆచారి, మైనారిటీ నాయకులు జి. గుల్జార్ భాష, పలువురు తెలుగుదేశం నాయకులు, మైనారిటీ ముస్లిం నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు హాజరయ్యారు. చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం తెలుగు ప్రజలందరి పండుగగా రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలి సుబ్బారెడ్డి అభివర్ణించారు. తెలుగు ప్రజలందరూ ప్రపంచవ్యాప్తంగా అభిమానించే ఏకైక నాయకుడు ఒక చంద్రబాబు నాయుడు అని అన్నారు. నాడు హైదరాబాదు కానీ.. నేడు ఆంధ్రప్రదేశ్ గాని అభివృద్ధి పదంలో పయనిస్తుందంటే అందుకు ప్రధాన కారకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్తును ముందే ఊహించి తదనుగుణంగా అభివృద్ధికి పునాదులు వేయగలిగిన సామర్థం కలిగిన పరిపాలనాదక్షుడు మన ముఖ్యమంత్రి కావడం ఆంధ్ర రాష్ట్రం చేసుకున్న అదృష్టమన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రము మరో 20 ఏళ్ల ముందుకు సాగి దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా నిలుస్తుందన్న ఆకాంక్షను పోలి సుబ్బారెడ్డి వ్యక్తపరిచారు.

# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
స్థానిక నెహ్రూ రోడ్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 75 కేజీల కేక్ కట్ చేసి నాయకులతో,కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల వయసులో కూడా నవయువకుడిలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని నిరంతరం కష్టపడుతున్నాడని అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం వల్లనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అవుతుందనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇవ్వడం జరిగిందని నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కష్టపడే వ్యక్తి చంద్రబాబన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వోక్ఫోర్డ్ గౌరవ సభ్యులు బేపారి జాకీర్ అహ్మద్, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నేత చంద్రబాబు నాయుడు

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**ఖాజీపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
దేశం గర్వించదగ్గ నేత మన ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు అని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కొనిఆడారు. చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఖాజీపేట సాయిబాబా ఆలయం దగ్గర నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుల్లో చంద్రబాబు నాయుడు అగ్రస్థానంలో ఉంటారని, ఉత్తమ నాయకత్వం ఆయన ప్రత్యేకత అనీ, ప్రజారంజక పాలనలో సమకాలీన దేశ నాయకులందరికి ఆయన ఆదర్శమని కొనిఆడారు. చంద్రబాబు నాయుడు ఆంధ్ర అభివృద్ధికి కఠోర శ్రమతో శ్రమిస్తూ, పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేస్తూ, అభివృద్ధికి మారుపేరుగా నిలిచారని అలాంటి గొప్ప నేత ఆంధ్రప్రదేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల తెదేపా మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బొగ్గుల చంద్ర ఓబుళ్ రెడ్డి, ఎంపీటీసీ చంద్రభాస్కర్ రెడ్డి, తెదేపా నాయకులు నాగశివారెడ్డి, భూమాయపల్లి సర్పంచ్ సుబ్బయ్య, ముత్తులూరపాడు బాబు మరియు పెద్దఎత్తున తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జన్మదినం సంధర్భంగా అన్నదానం

**ఖాజీపేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఖాజీపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. భూమాయపల్లి వద్ద ఉన్న అమ్మ అనాధాశ్రమంలో వృధ్ధులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా తెదేపా యువ నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి మాట్లాడుతూ విజనరీ ఉన్న నేత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన సారధ్యంలో ఆంధ్రప్రదేష్ అభివృద్ధి వైపుకు పరిగెడుతోందని అన్నారు. గత ప్రభుత్వంలో తిరోగమనంలో ఉన్న అభివృద్ధి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక పురోగమనం వైపు పయనిస్తుందని, అందుకు కారణం చంద్రబాబు నాయుడు గారి కార్యదక్షత, ముందుచూపులే ముఖ్య కారణం అని ఇలాంటి కార్యదీక్షపరుడు ముఖ్యమంత్రిగా ఉండటం ఆంధ్ర ప్రజల అదృష్టం అని త్రివిక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని మాతో పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అలాగే సోమల త్రివిక్రమ్ రెడ్డి స్వగ్రామమైన సన్నపల్లెలో బాణాసంచాల మోతల మధ్య భారీ కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకల్లో సోమల త్రివిక్రమ్ రెడ్డి, ముత్తులూరు పాడు బాబు, తుమ్మలూరు సుబ్బారెడ్డి, తుమ్మలూరు చిన్న సుబ్బారెడ్డి, తుమ్మలూరు వీరశేఖర్ రెడ్డి, తుమ్మలూరు సుధ రెడ్డి, సోమల మణినాధ రెడ్డి మరియు పెద్దఎత్తున తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.



# టెంపొరరీ అపాయింట్‌మెంట్స్ నెపంతో రెగ్యులరైజేషన్ రెజెక్షన్ కూడదు

## (సుప్రీం కోర్టు తీర్పు)

**బద్వేలు లీగల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
టెంపొరరీ అపాయింట్‌మెంట్స్ కారణంతో ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా రిజెక్ట్ చేయడం సరి కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడుతూ పర్మనెంట్ ఉద్యోగులకు లభించే ప్రయోజనాలను ఎగవేత చేయడానికి ప్రభుత్వ సంస్థలు డైలీ వేజెస్ ప్రాతిపదికన టెంపొరరీగా ఉద్యోగులను నియమించుకునే విధానాన్ని కోర్టు తప్పు పట్టింది. రాజ్యాంగ నిబంధనలను నెరవేర్చకుండా, మంజూరైన ఉద్యోగాలు లేకుండా దినసరి కార్మికులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరలేరని 2006 లో కర్ణాటక ఎదిరి ఉమాదేవి కేసులో ఇచ్చిన తీర్పు అన్ని కేసులకు వర్తించదని సుప్రీం కోర్టు ధర్మాసనం సుస్పష్టం చేసింది. ఉద్యోగులను/ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, తాత్కాలికంగా పనిచేస్తున్న ఉద్యోగులు పెట్టుకున్న దరఖాస్తుల విషయంలోను ఉమాదేవి కేసును ఉపయోగించుకోవడం కుదరని పేర్కొనింది. ఘజియాబాద్ నగర్ నిగంలోని ఉద్యానవన శాఖలో పనిచేస్తున్న గార్డెనర్లు దాఖలు చేసిన పిటీషన్‌ను విచారించిన ధర్మాసనం తే.31-01-2025 దీన ఈ తీర్పును వెలువరించింది. (శ్రీపాల్ మరి ఒకరు ఎదిరి నగర్ నిగం ఘజియాబాద్, సివిల్ అప్పీల్స్ నెం.8157, 8158, 8179/2024.)

# ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా వస్త్రాలు పంపిణీ



**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
క్రీస్తు పునరుత్థాన పండుగను పురస్కరించుకొని పట్టణంలోని పలువురు క్రైస్తవులకు సిఎస్ఐ టౌన్ చర్చి సంఘ సభ్యులు నాగ దాసరి చెన్నారాయుడు, ఇమ్మరాజు బెనహర్, పెద్దిటి సుధాకర్, బాబు, అల్లూరి సుధాకర్, మధు ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వస్త్రాల ను ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే సుదలు పలువురికి అందజేశారు. అనంతరం అన్నదానము కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభశుక్రవారం(గుడ్ ఫ్రైడే) రోజున శిలువలో మరణించిన యేసుప్రభువు ఆదివారం నాడు మరణం గెలిచి తిరిగి లేచాడని మానవ పాప ప్రక్షాళన కోసం శుభశుక్రవారం రోజున సిలువ మ్రానుపై మరణించి యేసుప్రభువు మరణమును జయించి మృత్యుంజయుడుగా పునరుత్థానుడిగా తిరిగి లేచాడని దీనిని జ్ఞాపకం చేసుకుంటూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారన్నారు. ఇలాంటి రోజు ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన దాతలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, అట్లూరు మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మోలాలి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రమేష్ బాబు,జిల్లా డిస్టిక్ సెక్రెటరీ తోట నాగేశ్వరరావు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**సిబ్యాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను, రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, గంగిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్యాల గ్రామంలో నందు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో, ర్యాష్ట్ర అభివృద్ధి సంక్షేమ వైపు పరుగులు పెడుతుందన్నారు. సిబ్యాల గ్రామంలో నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసే సిబ్యాల గ్రామ అభివృద్ధికి తోడ్పడతామన్నారు.



# తరలి వచ్చిన వేలాది మంది భక్తులు

## భక్తులతో కిక్కిరిసిన క్యూలైన్లు

**లక్కిరెడ్డిపల్లె; ఏప్రిల్ 20 ప్రభాతవార్త**



మండలంలోని శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి వేలాది మంది భక్తులు ఆదివారం బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. జాతర ముగిసిన తర్వాత రెండవ ఆదివారం కావడంతో గ్రామ బోనాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల కు చెందిన భక్తులే కాకుండా వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు ఆలయం కి తరలి రావడంతో అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజాము నుండే క్యూలైన్లో భక్తులు వేచి ఉండాల్సి వచ్చింది. లక్కిరెడ్డిపల్లె పోలీసులు తో పాటు ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు , ఆలయ పూజారులు చెల్లు గంగన్న కుమారులు సురేంద్ర యాదవ్ భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించే విధంగా చొరవ చూపుతూ అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఆలయ ప్రాంగణం చుట్టూ శీతల పానీయాలు అంగళ్ళు, మిఠాయి కొట్టులు, అత్యధికంగా చెరుకుల బండ్లు ఆలయం ప్రాంగణం కి చేరుకోవడంతో చిన్న పాటి జాతరను తలపించింది.ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో భక్తులకు చలువ పందిళ్లు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పూజలు వేలాది మంది భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

**సంబేపల్లి ఏప్రిల్ 21 ప్రభాతవార్త**
పోలవరం నిర్మాణ నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను సంబేపల్లి మండలంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు మాజీ సర్పంచ్ మన టిడిపి నాయకులునాగేశ్వర్ నాయుడు టిడిపి కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలుపెరుగని పోరాట యోధుడు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత అమరావతి నిర్మాణం రూపకర్త నేత రాష్ట్ర అభివృద్ధిలో తన ముద్ర వేసుకున్న మేధావి చంద్రబాబు నాయుడు అని ఆయన ఇటువంటి పుట్టిన రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

